మెదక్ సంగారెడ్డి సిద్దిపేట



నవతెలంగాణ 1

గురువారం 17 ఆగస్టు 2023



సైనిక్ పాఠశాలకు జోగిపేట విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పద్మసుదీప్ సైనిక్ పాఠశాలకు ఎంపికయ్యాడు. ఇటీవల ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్-2023లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర పరిధిలో 32వ ర్యాంకు, ఆల్ ఇండియా స్థాయిలో 917వ ర్యాంకు సాధించాడు. హర్యానా రాష్ట్రంలోని సైనిక్ స్కూల్ రేవారి పాఠశాలకు 9వ తరగతిలో ఎంపికయ్యాడు. ఎంట్రన్స్ పరీక్షలు, మెడికల్ టెస్ట్‌లలో విజయవంతంగా పూర్తి చేసి పాఠశాలలో అడ్మిట్ కూడా అయ్యాడు. జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సైనిక్ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.నర్సింలు, పీఆర్టీయూ మాసపత్రిక సంపాదకులు ఏ. మానయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.నరోత్తం కుమార్, రాజమల్లు, పాఠశాల అధ్యాపకులు శాలువా, పూల మాలలతో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో సైనిక అధికారిగా దేశానికి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.

ఈవీఎంలపై అవగాహన



- కొనసాగుతున్న ఓటర్ల నమోదు, చేర్పులు మార్పులు
- పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు సిద్ధం
- ఎన్నికల ప్రిపరేషన్‌లో రెవెన్యూ, పోలీస్ శాఖలు
- పటాన్‌చెరులో అత్యధికం.. దుబ్బాకలో అత్యల్పం

నియోజకవర్గం	పోలింగ్ బూతులు	ఓటర్లు
సంగారెడ్డి	280	215382
పటాన్‌చెరు	363	328736
జహీరాబాద్	313	239483
నారాయణఖేడ్	296	204043
అందోల్	308	226107
మెదక్	274	202636
నర్సాపూర్	302	206837
గజ్వేల్	316	252671
సిద్దిపేట	257	218770
దుబ్బాక	253	187892
హుస్నాబాద్	306	227227

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల వాతావరణం పొలిటికల్ ఫోరంలోనే కాకుండా అధికార యంత్రాంగంలోనూ వేడెక్కింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఎన్నికల పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే రెవెన్యూ, పోలీస్ శాఖలో కింది స్థాయి తహసీల్దార్, ఎస్ఐల నుంచి జిల్లా స్థాయి కలెక్టర్, ఎస్పీ వరకు బదిలీ అయ్యారు. పోలింగ్ బూతుల గుర్తింపు, ఈవీఎం ఓటింగ్ విధానంపై అవగహన, ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, అదనపు ఓట్ల తొలగింపు వంటి పనులు జరుగుతున్నాయి. ఓటర్ల జాబితాలు కూడా సిద్ధం చేశారు. మండల, పట్టణ, జిల్లా స్థాయిలో వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సెప్టెంబర్‌లో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశమున్నందున ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో ఐదు, మెదక్‌లో రెండు, సిద్దిపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వచ్చే అవకాశమున్నందున అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, మెదక్ కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఓటర్ల జాబితాలు, ఓటర్ల నమోదు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల విధుల సిబ్బంది, ఈవీఎం ఓటింగ్ విధానంపై అవగహన కల్పించడం వంటి పనుల్లో బిజీ అయ్యారు. సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్, సిద్దిపేట సీపీ శ్వేత, మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణలో బందోబస్తు ఏర్పాట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనపు భద్రత, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్, ఎన్నికల సిబ్బంది వంటి పనుల్ని చక్కబెడుతున్నారు.

పటాన్‌చెరులో ఎక్కువ.. దుబ్బాకలో తక్కువ ఓటర్లు

11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే... పటాన్‌చెరులో అత్యధిక పోలింగ్ కేంద్రాలు, ఓటర్లుండగా దుబ్బాక నియోజకవర్గంలో తక్కువ పోలింగ్ కేంద్రాలు, ఓటర్లున్నారు. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో 363 పోలింగ్ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 328736 మంది ఓటర్లున్నారు. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాలు, 187892 మంది ఓటర్లున్నారు. పటాన్‌చెరు తర్వాత సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో 316 పోలింగ్ కేంద్రాలుండగా 252671 మంది ఓటర్లున్నారు. అదే విధంగా జహీరాబాద్ నియోజకవర్గంలో 313 పోలింగ్ కేంద్రాలు, 239483 మంది ఓటర్లున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 306 పోలింగ్ కేంద్రాలు, 227227 మంది ఓటర్లు, నర్సాపూర్ నియోజకవర్గంలో 302 పోలింగ్ కేంద్రాలు, 206837 మంది, మెదక్ నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు, 202636 మంది, సంగారెడ్డి నియోజకవర్గంలో 280 పోలింగ్ కేంద్రాలు, 215382 మంది, సిద్దిపేట నియోజకవర్గంలో 257 పోలింగ్ కేంద్రాలు, 218770 మంది, నారాయణఖేడ్ నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు, 204043, అందోల్ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు, 226107 మంది ఓటర్లున్నారు.

వెబ్‌సైట్‌లో వివరాలు..

వెబ్‌సైట్ ద్వారా పోలింగ్ కేంద్రాల జాబితా, ఓటర్ల వివరాల్ని తెలు సుకునే అవకాశముంది. వెబ్‌సైట్‌లోకి వెళ్లగానే ఎలక్టోరల్ పోర్టర్ కనిపిస్తుంది. అందులో అసెంబ్లీ నియోజకవర్గాల వివరాలుంటాయి. వాటిల్లో ఓటర్ల వివరాలు తెలుసుకునే అవకాశముంది. అదే విధంగా పోలింగ్ కేంద్రాల జాబితాలు కూడా కనిపిస్తాయి. ఏ ఏ పోలింగ్ కేంద్రాల్లో ఎవరెవరు ఓటర్లున్నా రనేది కూడా తెలుసుకునే వీలుంది. పీడీఎఫ్ రూపంలో వచ్చే ఓటర్ల వివరాల్ని తెలుసుకోవచ్చు.

ఈవీఎం ఓటింగ్ విధానంపై విస్తృత అవగహనా

ఎన్నికల్లో కీలక భాగమైన ఓటింగ్ విధానంపై ప్రజల్లో అవగహన కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్లు, తహసీల్దార్ ఇతర పభుత్వ కార్యాలయాల్లో ఈవీఎం మిషన్ల ద్వారా ఓటింగ్ విధానంపై విస్తృత అవగహన కల్పిస్తున్నారు. డమ్మీ ఈవీఎంలతో పోలింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. వాటిల్లో ప్రజలు ఎలా ఓటు హక్కును వినియోగించుకోవాలనే విషయాలపై అవగహన కల్పిస్తున్నారు. 18 ఏళ్లు నిండిన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగహన కల్పించేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

బందోబస్తుపై పోలీస్ శాఖ దృష్టి

ఎన్నికల నిర్వహణలో కీలకమైన బందోబస్తు విషయంపై పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఇప్పటికే గుర్తించిన పోలింగ్ కేంద్రాల వారిగా అవసరమైన పోలీస్ బందోబస్తు కోసం సిబ్బందిని సిద్ధం చేస్తున్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల వారిగా ఉన్న పోలింగ్ కేంద్రాలు, రూట్ మ్యాప్ ఆధారంగా బందోబస్తు విధులు నిర్వహించేందుకు కావాల్సిన సిబ్బందికి డ్యూటీలు వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా పెట్టారు. ఆయా ప్రాంతాల్లో రౌడీ షీటర్లు, ఎన్నికల్లో గొడవలు చేసే వ్యక్తుల్ని ముందే గుర్తించారు. వారందరీ ఎన్నికల వేళ బైండోవర్ చేసేందుకు జాబితాలు తయారు చేస్తున్నారు. లైసెన్స్ కల్గి తుపాకీ, ఇతర ఆయుధాలు ఉన్న వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ఈవీఎం, వీవీప్యాట్‌పై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. కలెక్టర్ స్వయంగా రిజిస్టర్‌లో సంతకం చేసి ఈవీఎం మిషన్ ద్వారా ఓటు వేశారు. అనంతరం వీవీప్యాట్ స్లిప్‌ను మిషన్‌లో చుశారు. అందరికీ అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

గీతంలో పీఎక్స్ ఆర్‌డీ ల్యాబ్ ప్రారంభం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో పౌడర్ ఎక్స్-రే డిఫ్రాక్షన్ (పీఎక్స్ ఆర్‌డీ) ప్రయోగశాలను బుధవారం కెమిన్టక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ జేఏఆర్పీ శర్మ ప్రారంభించారు. క్రిస్టల్లో గ్రఫీ ఇండియా సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ప్రారంభోత్సవంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతాప్ కొల్లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎస్‌ఆర్డీ వినియోగాలు' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు జాతీయ కార్యశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శర్మ ఆ ప్రయోగశాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. తొలుత, వర్క్‌షాప్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ గుండ్ల రాంబాబు ఈ ప్రయోగశాలను పొందడానికి చేసిన కృషిని వివరిస్తూ, సగం ధనాన్ని క్రిస్టల్లోగ్రఫీ ఇండియా వారిచ్చినట్టు చెప్పారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం దీనిని స్వాగతిస్తూ, మంచి పరిశోధనా వాతావరణం లభించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. వర్క్ షాప్ లక్ష్యాలను కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ ఎం. సురేంద్రబాబు వివరించగా, డాక్టర్ నరేష్ కుమార్ కటారి, డాక్టర్ ఉమాదేవి ఈ కార్యశాలను సమన్వయం చేశారు.

ఉద్యోగస్తుల అరెస్టును ఖండించిన టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఎస్పీడీ కార్యాలయంలో బుధవారం నిరసన జరగ్గా.. అందులో పాల్గొన్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని టీఎస్‌యూటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్, సాయిలు, ఉపాధ్యక్షులు జే.కాశీనాథ్, సువర్ణ, కోశాధికారి శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సర్వశిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సిఆర్ పి, కేజీబీవీ సిఆర్టి, పిజిసిఆర్‌టి, ఎస్ఓ ఇతర సిబ్బంది అందరికీ టైం స్కేల్ ఇవ్వాలని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లాకు మంచి పేరు తేవాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



అథ్లెటిక్స్‌లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ సూచించారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘ ఆధ్వర్యంలో జయశంకర్ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ మిడిల్ డిస్టెన్స్ అండ్ లాంగ్ డిస్టెన్స్ పరుగు పందెం పోటీల ఎంపిక బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాగా కష్టపడి తల్లిదండ్రులకు, శిక్షకులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పన్యాల రామేశ్వర్ రెడ్డి, అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోల్ల వెంకటస్వామి, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య , శిక్షకులు కృష్ణ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

అండర్ 20 విభాగంలో ప్రవీణ్, ప్రవీణ్, జే.తుల్జారాం, అండర్ 18 విభాగంలో సంతోష్, అండర్ 18 బాలికల విభాగంలో సాహితీ, రేణుక, అండర్ 16 బాలుర విభాగంలో నందేశ్, అండర్ 14 బాయ్స్ జగన్, రంజిత్. ఈ నెల 20న గోల్కొండ ఆర్టిలర్ సెంటర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

దళితుల మధ్య చిచ్చు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నంగునూరు



దళిత బంధు పేరుతో దళితుల మధ్య కేసీఆర్, హరీశ్‌రావులు చిచ్చు పెట్టారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. బుధవారం నంగునూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాలలో ఒక్కగూటి పక్షుల్లా... అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్న దళితులను దళిత బంధు పథకం పేరు మీద వారిని విడగొట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. అధికారుల ద్వారా అర్హులందరికీ పథకం ఇస్తామని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఇప్పుడు తీరా ఎన్నికల సమయంలో ఊరికి మూడు, నాలుగు కుటుంబాలకే ఇచ్చి వారి మధ్య చిచ్చు పెట్టిన మోసకారులు హరీశ్‌రావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలకు ఇవ్వాల్సిన వేల కోట్ల రుపాయల నిధులు ఇతర పనులకు వాడుకున్న ప్రభుత్వం కేవలం ఓట్ల కోసమే ఇప్పుడు కొందరికి దళిత బంధు ఇచ్చి చేతులు దులుపు కుందామని కుట్ర చేస్తున్న కేసీఆర్ కుటుంబం తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. చాట్ల తౌడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టింద్రని దుయ్యబట్టారు. కొందరికి ఇచ్చిన పథకాల డబ్బులను అందరు పంచుకోవాలని మండల ప్రజాప్రతినిధుల ద్వారా హుకుం జారీ చేసిన మంత్రి హరీశ్‌రావు తీరు విడ్డూరంగా ఉందని వాపోయారు. ప్రభుత్వ ఖజానాలో డబ్బులు లేవన్న సంగతి తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. గొప్పలకు పోయిన ప్రభుత్వం పథకాన్ని అమలు చేశామని చెప్పుకోవడం కోసమే ఒక్కరికి మంజూరైన పథకం డబ్బులు పదిమంది పంచుకోవాలని చిల్లర పంచాయితీ పెట్టించడం సిగ్గుమాలినతనమన్నారు. అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొందరికే ఇచ్చి చేతులు దులుపు కోవాలని చూస్తే సిద్దిపేట పేట నియోజకవర్గంలోని దళితులందరినీ ఏకం చేసి జిల్లా కార్యాలయం, మంత్రి హరీశ్‌రావు ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ చెలికాని యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు అనరాజు నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు దాసరి కిషన్, జంగిటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి చింటూ, గుండబోయిన సాయి రాం, అల్లెపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఆర్థంగా, రాజకీయంగా ఎదగాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



దళితులు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే ఉన్నత స్థానంలో నిలుస్తారని ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు సల్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ భవన్‌లో దళిత నాయకులతో దండోరా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు ఇప్పుడిప్పుడే చైతన్యంగా ముందుకు వస్తున్నారన్నారు. సమాజంలో అన్ని రంగాలలో రాణించాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించాలన్నారు. హైదరాబాద్‌లో జరిగే దండోరా మహా సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రజ్ఞాపూర్ దండోరా నాయకులు సాయి రాములు, చెక్ పోస్ట్ నర్సయ్య, డాకని మల్లయ్య, ఇది దుర్గయ్య, డాకని భిక్షపతి ,గుండ్ర సాయిలు, డాకని కుమార్, గుండ్ర రామచంద్రము, సోం నరేష్, శివ్వని ఎల్లం, గుండ్ర యాదగిరి, సైధమ్మోళ్ల నర్సింలు, డాకని యాదగిరి, రాజి ప్రభు, క్యాసారం రాజు, బద్రి, ఈది యాదగిరి, రాజి శ్రీనివాస్, బండి నర్సింలు,ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు జై భీమ్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



రవాణా రంగ కార్మికులకి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణా పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షుడు మండల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న రంగం ప్రభుత్వ విధానాల పట్ల ఈ రంగంలోకి ఎక్కువగా డిగ్రీలు పీజీలు చేసి చదువుకున్న నిరుద్యోగులు గణనీయ సంఖ్యలో వస్తున్నారు అప్పులు చేసి వాహనాలు కొని నడుపుతున్నారు. ఈ రంగాన్ని అభివృద్ధి చేసేదానిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని అన్నారు. వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. పెరిగిన ఇన్సూరెన్స్ ధరలను తగ్గించాలి. అర్హులైన వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టివ్వాలి. యాక్సిడెంట్ బీమా ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలి. సాధారణ మరణాలకు అంగవైకల్యాలకు కూడా వర్తింప చేయాలి. నూతన మోటారు వాహన చట్టం 2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసే విధంగా ఉన్నది. దీన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. అధిక పెనాల్టీలు. చార్జీలు. టోల్ గేట్ చార్జీలు తగ్గించాలి. పెరిగిన డీజిల్,పెట్రోల్ ధరలు తగ్గించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఆటో, ట్రాలీ,హైయిర్ బాస్,ప్రైవేట్ కార్లు, డీసీఎ,ట్రాక్టర్లు,గూడ్స్ వాహనాలు, క్యాబ్ నడిపే కార్మికులందరూ ఐక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక పోరాటాల్లో కలిసి రావాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మండల భాస్కర్, జిల్లా నాయకులు మామిడాల కనకయ్య భాష బోయిన నరసింహులు, గౌర బోయిన నరసింహులు, చింతల మహేష్, మల్లం సుధాకర్, చొప్పరి రాజశేఖర్, సుదర్శన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఎన్నిక

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



సిద్దిపేట జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని బుధవారం టీహెచ్‌ఆర్ నగర్‌లోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా జికురు పరమేశ్వర్ (పుల్లూరు), అధ్యక్షులుగా గోవిందు రామకృష్ణ(సిద్దిపేట), ప్రధాన కార్యదర్శిగా పిట్ల తిరుపతి (హుస్నాబాద్), ఉపాధ్యక్షులుగా చిలుముల వెంకటేశం ముదిరాజ్(దుద్దెడ), తుమ్మల తిరుపతి (చిన్న కోడూరు), గొట్టం కోటేశ్వరరావు (దుబ్బాక), బండి ప్రసాద్ (సిద్దిపేట), సహాయ కార్యదర్శులుగా చెరుకు సతీష్ (హుస్నాబాద్), జెట్టి మహేష్ ముదిరాజ్ (బెజ్జంకి), కోశాధికారిగా జక్కుల శ్రీకాంత్ (సిద్దిపేట), మీడియా సెల్ కన్వీనర్ గా బైరి సతీష్ (సిద్దిపేట) ,కార్యవర్గ సభ్యులుగా పిట్ల శ్రీనివాస్ (సిద్దిపేట), మద్దికుంట శ్రీకాంత్ (సిద్దిపేట), చిరంజీవి (హుస్నాబాద్), నారదాసు ఈశ్వర్ (సిద్దిపేట), తౌటి బాబు (నారాయణరావుపేట), సౌడు స్వామి (దుబ్బాక)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలలో ఉన్న ముదిరాజ్ జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ముదిరాజుల ఐక్యత కోసం పాటుపడతామని తెలిపారు. సమావేశంలో సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక విలేకరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది వేతనాలు పెంచాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి


నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



మోడల్ స్కూల్ హాస్టల్ సిబ్బంది వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. మోడల్ స్కూల్ హాస్టల్ నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరుతూ బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో 10 సంవత్సరాలుగా పని చేస్తున్నారని తెలిపారు. 'వీరిని 2018లో సర్వ శిక్ష అభియాన్‌లో విలీనం చేశారు. మోడల్ స్కూల్‌లో జీవో 60 అమలు చేస్తున్నారు. హాస్టల్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు వేతనాలు పెంచి నిర్దిష్ట డ్యూటీ చార్ట్ అమలు చేయాలి. వీరితోపాటు అదనపు సిబ్బందిని నియమించడం వల్ల ఉపయోగం ఉంటుంది. మోడల్ స్కూల్ తరహాలోనే జీవో 60 ప్రకారం కేర్ టేకర్ కి రూ.22,750, ఏఎన్ఎంకి రూ.19,500, వాచ్మెన్, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజీర్కి రూ.15600 వేతనాలు పెంచాలి. పర్మినెంట్ చేయాలి. ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల వలే అన్ని సౌకర్యాలు కల్పించాలి. పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి. 24 గంటల పని విధానం రద్దు చేసి 8 గంటల డ్యూటీ చార్ట్ అమలు చేయాలి. స్కూల్, హాస్టల్‌లో ఖాళీ పోస్టులు ఇద్దరూ స్వీపర్, డే వాచ్మెన్, స్కావెంజర్ వెంటనే భర్తీ చేయాలి. పీఎఫ్ ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలి. హాస్టల్ సిబ్బందికి ఫర్నిచర్, ఫోన్ సౌకర్యం కల్పించాలి. హాస్టల్ పిల్లలకి సరిపడు మందులు ఏఎన్ఎంలకు ఇవ్వాలి. హాస్టల్ స్కావెంజర్లకి జీవో ప్రకారం వేతనాలు నిర్ణయించాలి. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం' అని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బాలుబాయ్, సంధ్య, రాజమణి, స్వాతి మాధవి ఓచ్ మెన్, కాశీనాథం సుజాత ఇందిరా తదితరులుపాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన రైతు చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ- కొల్చారం



ఆర్థిక ఇబ్బందులు భరించలేక పురుగుల మందు తాగిన రైతు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని అంసానిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతుడి కుమారుడు గొలపల అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొలపల నర్సింహులు (45) గత మూడు రోజుల క్రితం తన వ్యవసాయ పొలానికి నీరు పారించేందుకు తన కుమారుడు అరుణ్ తన ద్విచక్ర వాహనంపై పొలం వద్ద దింపి ఇంటికి వెళ్లాడు. అదేరోజు సాయంత్రం తిరిగి ఇంటికి ఎక్కించుకరానికి వెళ్లగా ఆచూకీ లభించలేదు. దీంతో చుట్టుపక్కల వెతకగా ఓ ముళ్ల పొదల చాటున పడుకొని ఉన్నట్లు తెలిపారు. అక్కడికి వెళ్లి చూడగా పక్కనే గడ్డి మందు ఖాళీ డబ్బకనిపించగా అప్పటికే బుడగలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం కోసం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించగా పురుగుల మందు తాగినట్లు నిర్ధారణ చేశారని తెలిపారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఎస్సై మహ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వాటర్ ప్లాంట్‌కు రిపేర్ చేయాలి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో పాడైపోయిన వాటర్ ప్లాంట్‌కు రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో పాత వాటర్ ప్లాంట్ ఎదుట ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ పాడైనా బాగు చేయకపోవడంతో తాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు విన్నవించినా ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వాటర్ ప్లాంట్ ను బాగు చేసి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజిత, మల్లవ్వ, పరమేశ్వరి, మౌనిక, కనకవ్వ, ఎల్లవ్వ,శ్రీలత, జ్యోతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ బీసీబంధు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



'కాంగ్రెస్, టీడీపీలు అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు ఏమీ చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి బీసీకి బీసీ బంధు ఇస్తుంది' అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని హుస్నాబాద్ మున్సిపల్, హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలకు చెందిన 295 మంది లబ్ధిదారులకు బీసీబంధు పథకం ద్వారా మంజూరైన రూ.2 కోట్ల 95 లక్షల విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ బీసీల ఆర్థిక స్వావలంబన, కులవృత్తుల పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ బీసీ బందు పథకం ప్రవేశపెట్టారని అన్నారు. నియోజకవర్గంలో 7232 మంది బిసి బంధు కు అప్లై చేసుకోగా 6022 మందిని లబ్ధిదారులుగా గుర్తించామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి విధంగా అద్భుతంగా పరిపాలన సాగిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు.

బీసీ బంధుతో పేదరిక నిర్మూలన

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న బీసీ బంధుతో పేదరిక నిర్మూలన జరుగుతుందని సిద్దిపేట జెడ్పి చైర్మన్ రోజా శర్మ అన్నారు. బీసీ బంద్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. కులవృత్తులు కనుమరుగు అవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అండగా నిలిచిందన్నారు. బ్యాంకు లింకేజి లేకుండా ప్రభుత్వ ఇచ్చే బీసీ బందుతో మీ కుటుంబాలు బాగుండాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో నిస్వార్థంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే సతీష్ కుమార్ భారీ మేజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, సిద్దిపేట ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీరామ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ ఎంపీపీ లకవత్ మానస ,జెడ్పిటిసి భూక్యా మంగ, వివిధ మండలాల ఎంపీపీలు జెడ్పీటీసీలు కీర్తి, అనిత, వినిత, స్వప్న హుస్నాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ సిద్ధిపేటరూరల్



మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి ట్రాఫిక్ సిఐ రామకృష్ణ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మైనర్‌డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపవద్దని తెలిపారు. సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్‌తో వెళ్లే వాహనానికి 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు, ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై ఫ్లెక్సీ పై ప్రింట్ చేసిన సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఇంద్రాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాసవీ సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



వాసవీ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ మాజీ సర్పంచ్ కీర్తి శేషులు పొద్దుటూరి రామ్ రాజేశం రాజేశ్వరి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అమావాస్య అన్నప్రసాద కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా వాసవి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కూతుళ్ళ అల్లుళ్ళు శ్రీలత భాస్కర్, పద్మ రవీందర్, కృష్ణ కుమారి కృష్ణమూర్తి, భాగ్య రవీందర్ దాదాపు 300 మందికి అమావాస్య అన్నదానం నిర్వహించమన్నారు. అన్నదానం మహా దానం అని అమావాస్య రోజున అన్నదానం చేస్తే పితృ దేవతల అనుగ్రహం ఉంటుందన్నారు. మూడు సంవత్సరాలుగా ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, సూర ఆంజనేయులు,దొంతుల సత్యనారాయణ, సిద్దేశ్వర్,కైలాస ప్రశాంత్,ఉమేష్,ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందర్శకులతో కిటకిటలాడిన కేతకి ఆలయం

నవతెలంగాణ-ఝరాసంగం



శైవ క్షేత్రాల్లో అతి పురాతనమైన దేవాలయం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయం బుధవారం అమావాస్య కావడంతో సందర్శకులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, మహా మంగళ హారతి, లాంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ముందుగా అమృతగుండంలో స్నానాలు ఆచరించి అన్న ప్రసన్న పూజలు చేసి గర్భగుడిలోని స్వామి వారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని పోతులబొగుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉండడంతో ఆర్థికాభివృద్ధి జరుగుతున్నదని.. అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్, ప్రేమ్, రాహుల్ కిరణ్, మైపాల్, గంగారం, రాములు, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, మాజీ సర్పంచ్ సంగిశెట్టి శ్రీహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కోర్టు ఏర్పాటుకు చర్యలు ఎమ్మెల్యే

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్‌ల నేతృత్వంలో ఎమ్మెల్యేను నర్సాపూర్ కోర్టు న్యాయవాదుల బృందం కలిసి, కోర్టు భవన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. జిన్నారం, గుమ్మడిదల, హత్నూర మండలాల ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం నూతన కోర్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు. త్వరితగతిన నూతన కోర్టు భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిన్నారం మండల శాఖ అధ్యక్షులు రాజేష్, నాయకులు గోకర్ శ్రీధర్ గౌడ్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాగా ఈ కోర్టు ఏర్పాటు విషయమై న్యాయవాదులతో కలిసి స్థానిక ఎస్ఆర్ఈజీఎస్, ఎమ్మార్సీ భవనాలను పరిశీలించారు.

ఘనంగా సయ్యద్ షకిల్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

బీఆర్ఎస్ నాయకుడు సయ్యద్ షకిల్ జన్మదిన వేడుకలను ముంగి చౌరస్తాలో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జహీరా బాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన గా.. డప్పు చప్పులతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, యువకుల మధ్య షకిల్ కేక్ కట్ చేశా రు. అనంతరం విందును ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో పలు పార్టీల నాయ కులు భాస్కర్‌రెడ్డి, మహిపాల్, ముంగి శ్రీనివాస్ రెడ్డి, షబ్బీర్ ఖాన్, దేవదాస్, శేఖర్‌రెడ్డి, బసవరాజ్, ప్రవీణ్, షఫీయొద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

నరోత్తం సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణానికి చెందిన యువకులు అరవింద్, సుధాకర్, రవికిరణ్, నవిద్ ఖాన్,సోఫీ అజామ్, ఆదనాన్, హైర్, నజిమ్ తదితరులు బీఆర్ఎస్ నాయకులు వై.నరోత్తం సమక్షంలో బుధవారం బీఆర్ఎ స్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి నరోత్తం ఆహ్వానించారు. మంత్రి హరీశ్‌రావు సమక్షంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాణిక్ ప్రభుగౌడ్,రాజ్ కుమార్,ఈశ్వర్, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని చింతల్ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 24 మంది విద్యార్థులకు సిగ్నోడ్ ఫౌండేషన్ ఇండియా పరిశ్రమ సహకారంతో సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయురాలు వి.అరుణ ప్రోత్సాహంతో విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా సైకిళ్లను పంపిణీ చేయడం సంతోషకరమని.. ఆమెను పలు వురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి సుధాకర్, ప్లాంట్ మేనేజర్ ఎస్.ప్రభాకర్, ప్రొడక్షన్ మేనేజర్ వి.ఆదిశేకర్ రాజు, హెచ్ ఆర్ విఎస్ పని కాంత్, క్వాలిటీ ఇన్సూరెన్స్ మేనేజర్ అభిషేక్ సారథి, ఉపా ధ్యాయులు అరుణ, పిఈటీరవి, ఉపాధ్యాయులు, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేత

నవతెలంగాణ-హత్నూర



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ క్రీడాకారులకు ఎంపీపీ బావిలాల నర్సింలు చేతుల మీదుగా స్పోర్ట్స్ టీషర్ట్స్ అందజేసినట్టు యూత్ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఉల్లా సంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడాకా రులకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. వారి సేవలకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, హెచ్ఎం లక్ష్మారెడ్డి, పిఈటి రామరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎండి గౌస్ సంతు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దచెల్మడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషోపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెద్దపురం దుర్గయ్య తన తండ్రి పెద్దపు రం తుల్జయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు టై, బెల్టులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు పులుమామిడి సుధాకర్, ఉపాధ్యాయులు దుర్గయ్య మహేందర్, రవికుమార్, నాగభూషణం, వినోద, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి పిలుపుని చ్చారు. హరితహారంలో భాగంగా బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 6వ వార్డ్ బాలాజీనగర్ కాలనీలో బుధవారం ప్రతీ ఇంటికి ఆరు మొక్కల చొప్పున కమిషనర్ సంగారెడ్డితో కలిసి కౌన్సలర్ గుండ్ల సుజాత చేతుల మీదుగా కాలనీ వాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్, రఘు రామ్‌రెడ్డి, వినోద్, ఆర్‌పి కవిత, మున్సిపాల్టీ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి వేడుకలను బీజేపీ బొల్లారం అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వ హించారు. కృష్ణారెడ్డి కార్యాలయంలో వాజపేయి చిత్ర పటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాజపేయి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సరితా రెడ్డి, మేఘనా రెడ్డి,రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను విక్రయించడం సరికాదు

నవతెలంగాణ-జహీరాబాద్



విలువైన ప్రభుత్వ భూములను విక్రయించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది బి.గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గల విలువైన ప్రభుత్వ భూములను విక్రయించడం ఎంతవరకు సమంజసమన్నారు. సంపద సృష్టించి పథకాలను అమలు చేయాలి కానీ.. విలువైన భూము లను అమ్మి పథకాలను అమలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ భూము లను, ప్రభుత్వ సంస్థలను కాపాడి ప్రభుత్వానికి అందించిం దన్నారు. వాటిని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం విక్రయించి.. భావితరాలకు నష్టం కలుగజేస్తుదన్నారు. మేధావులు ఈ విషయంలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన నిమ్స్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తే.. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయ న్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారము ప్రభుత్వం భూసేకరణన చేయాలన్నారు. కానీ భూసేకరణలో ఆలస్యం జరుగుతున్నదని.. జహీరాబాద్ ప్రాంత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- సొంత నిధులతో ఇస్నాపూర్ మైనార్టీ పాఠశాలకు మైక్ సెట్, క్రీడా సామగ్రి పంపిణీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వాన ప్రభుత్వ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు, నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతున్నదని.. దాంతో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోగల మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు లక్ష రూపాయల సొంత నిధులతో కొనుగోలు చేసిన మైక్‌సెట్, క్రీడా పరికరాలు, కుర్చీలను బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటుచేసి ఒక్కో విద్యార్థి పై లక్షా 20 వేల రూపాయల వ్యయం చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కోసం రహదారిపై నిరసన



నవతెలంగాణ-జోగిపేట

తమకు దళితబంధు పథకం కేటాయించాలని డిమాండ్ చేస్తూ అందోల్ మండల పరిధిలోని మన్సానిపల్లి గ్రామ దళితులు జోగిపేటలోని ప్రధాన రహదారిపై బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం మద్దతు ప్రకటించి ఆందోళనలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులను కాకుండా అర్హులను గుర్తించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ చెందిన నాయకులకు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామంలో 126 దళిత కుటుంబాలు ఉన్నాయని, అందులో కేవలం 8 మందికి మాత్రమే కేటాయించారన్నారు. అణగారిన వర్గాలను, తిండి లేని వారిని, గుడిసెలు లేని వారిని పక్కన పెట్టారని ఆరోపించారు. అధికారులు నిజమైన లబ్దిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తమకు న్యాయం చేయాలన్నారు. వారి ధర్నాతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసు కున్న జోగిపేట పోలీసులు రాష్ట్ర వద్దకు వచ్చి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెంట్ అశోక్‌కు వినతి పత్రం అందజేశారు.

కొండాపూర్ ఏపీఎం, సీసీలను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కొండాపూర్



ఐకేపీ వీవోఏలను మండల ఏపీఎం, సీసీలు ఇటీవలే జరిగిన జనరల్ బాడీ సమావేశంలో అవమానించారని.. కాబట్టి వెంటనే వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ భవనం ఎదుట వీవోఏలు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏపీఎం, సీసీలు ప్రభావతి, ప్రవీణలు ఐకెపి వీవోఏలను అవమానించారన్నారు. సీసీలు చేయాల్సిన ఆన్‌లైన్ పనిని కూడా వీవోఏలతో చేయిస్తున్న దుస్థితి ఈ మండలంలో ఉందన్నారు. ఆ పనిని చేయబోమని చెప్పినందుకు.. ఆఫీస్ నుంచి గెంటివేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. వీవోఏలతో ఎంతో పని చేయించుకుంటూ వారిని అవమానించడం సిగ్గుచేటన్నారు. వెంటనే జిల్లాలోని అధికారులు స్పందించి.. కొండాపూర్ ఏపీఎం, సీసీలను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. వాళ్ళ అవినీతిపై సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న అకౌంటెంట్‌ను కూడా సస్పెండ్ చేయాలన్నారు. వెంటనే ఉన్నత అధికారులు వీరిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మహిళా సంఘం సభ్యులతో కలిసి సదరు ఉన్నత అధికారుల కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వీవోఏలా సీఐటీయూ అనుబంధ యూనియన్ నాయకులు శ్రీను, రాజా గౌడ్, సురేష్, అన్నపూర్ణ, లక్ష్మి, అశ్విని, విజయలక్ష్మి, ప్రభావతి, సరిత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుదాం



నవతెలంగాణ-సదాశివపేట

కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ పిలుపునిచ్చారు. కేవీపీఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆధ్వర్యంలో '76 ఏళ్ల స్వాతంత్ర్యం.. ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై సదాశివపేటలోని ఆ సంఘం కార్యాలయంలో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.అశోక్ మాట్లాడుతూ.. కొట్లాడి బ్రిటీష్ వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టాం.. కానీ అంటరానితనాన్ని, కుల నిర్మూలనను పారదోలడం సాధ్యం కావడం లేదన్నారు. నేటికీ దళితులపై దేశవ్యాప్తంగా ఏదో ఒకచోట దాడులు, దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయని.. వాటి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కుల వ్యవస్థను రక్షించే బాధ్యత 'మనుస్మృతి' తీసుకుందని.. అదే విధానాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్నాయని విమర్శించారు. విద్య, ఉద్యోగ రంగాలు, భూములతో పాటు సంక్షేమ పథకాల్లో కూడా దళితులకు సరైన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పౌర హక్కులు కాలరాస్తున్నాయని.. అందుకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షులు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, రాజేష్, మహేందర్, లక్ష్మణ్, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో 'అమరుల యాదిలో' చైతన్యయాత్ర

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



కల్లుగీత కార్మిక సంఘం నారాయణఖేడ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బోరంచ పోచమ్మ దేవాలయం వద్ద ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్ అధ్యక్షతన 'అమరవీరుల యాదిలో' సామాజిక చైతన్య యాత్ర సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీత వృత్తి రక్షణకు, సామాజిక చైతన్యం కోసం పోరాడిన మహనీ యులను గుర్తుచేస్తూ ఆగష్టు 2న బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి నుంచి 18న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు 'అమరుల యాదిలో' పేరుతో సామాజిక చైతన్య యాత్రను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సభలు, సమావేశాల ద్వారా అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామన్నారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాదిమందికి సామాజిక చైతన్యం కల్పిస్తామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మికులను రాజకీయ పార్టీలకతీతంగా ఐక్యం చేసి హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ సంద ర్భంగా సాంస్కృతిక, సేవా కార్య కార్యక్రమాలు హెల్త్ క్యాంప్ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని.. ఇందులో గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్య లు కుమార్‌గౌడ్, శేఖర్ గౌడ్, డివిజన్ గౌరవాధ్యక్షులు నరసి ంహ గౌడ్, డివిజన్ నాయకులు లక్ష్మాగౌడ్, భూవ గౌడ్, రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశంగౌడ్, అంజా గౌడ్, బాలా గౌడ్, బాలరాజ్‌గౌడ్, పండరీగౌడ్, రమణగౌడ్ పాల్గొన్నారు.

బీసీబంధు కాదు.. బీఆర్ఎస్ కార్యకర్తల బంధు

నవతెలంగాణ-గుమ్మడిదల



చేతి కులవృత్తిదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తీసుకువచ్చిన బీసీబంధు.. 'బీఆర్ఎస్ కార్యకర్తల బంధు'గా మారిందని మండల తెలుగు యువత అధ్యక్షుడు పోర్చుగారి శ్రావణ్‌రెడ్డి ఆరోపించారు. మండలంలో అసలైన లబ్దిదారు లకు కాకుండా.. బీఆర్ఎస్ కార్యకర్తలకే బీసీబంధును కేటాయించారని విమర్శించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఎన్నో అష్ట కష్టాలు పడి.. మండల రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి బీసీబంధుకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అయితే వారికి కాకుండా.. కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే బీసీబంధును కేటాయించారని మండిపడ్డారు. కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్థానిక ధ్రువీకరణ పత్రాల కోసం, సంబంధిత రెవెన్యూ కార్యాలయంలో చుట్టూ తిరిగి కాగితాల ఖర్చులకోసం బీసీ కుటుంబాలు ఎంతో డబ్బును వృధా చేసుకున్నారన్నారు. దళిత బంధు పేరుతో దళితులను, బీసీబంధు పేరుతో బీసీ వర్గాలను, క్రిస్టియన్‌బంధు పేరుతో క్రిస్టియన్స్‌ను కులమత తేడాలతో విభజించి పాలించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదన్నారు. తెలంగాణలో తెలుగుదేశం అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి దళితబంధు, బీసీ బంధు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విశ్వకర్మలు, కుమ్మరి, బీసీ కుటుంబాల ప్రజలు తదితరులు ఉన్నారు.

18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

18 ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఫర్వీన్ షేక్ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డి మండలంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. బీఎల్వోలు ఓటరు జాబితాతో ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి నుండి ఫారం - 6 సేకరించి నమోదు చేస్తున్నారన్నారు. నేరుగా ఫారం-6 నింపుకొని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకొస్తే ఆన్‌లైన్ అప్లోడ్ చేస్తామన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి వలసలు

నవతెలంగాణ-కల్హేర్



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవులపురం రూబెన్, అశోక్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నారాయణఖేడ్‌ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. దీంతో సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ భూంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కిష్టారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు హనుమంత్‌రెడ్డి, సంగమేష్, తదితరులు పాల్గొన్నారు.

మోగిన కాంట్రాక్టు ఏఎన్ఎంల సమ్మె సైరన్





నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ.. జిల్లా కేంద్రంలోని డీఎంఅండ్ హెచ్ఓ కార్యాలయం ఎదుట, జహీరాబాద్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మెను ప్రారంభించిన అనంతరం సంగారెడ్డిలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, జహీరాబాద్‌లో జిల్లా సహా కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లా డుతూ.. గత 16 ఏండ్ల నుంచి సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్నా.. నేటికీ పర్మనెంట్ చేయక పోవడం చాలా దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు.. కేసీఆర్ కిట్టు, ఆన్‌లైన్‌లో, ఐహెచ్ఐపి, డబ్ల్యూహెచ్‌సి, అబాకర్స్, 32 రికార్డులను ఆన్లైన్ చేపిస్తూ.. 24 గంటల పనిభారాన్ని మోపుతున్నద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా.. గ్రామస్థా యిలో అనేక ఇబ్బందులను ఓర్చుకొని ఏఎన్ఎంలు చేస్తున్న కృషి వల్లే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తున్నదన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రెండేండ్లు కష్టపడి ప్రాణాలకు తెగించి వారి పనిచేశారని.. అయినప్పటికీ వారి సేవలను గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్, ఎన్‌సిడి, పిఎన్‌సిల విసిట్, టిబి కేసులు, లెప్రసీ ప్రతి నెల 100 శాతం కావాలని పై అధికారులు ఏఎన్ఎం లపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇది సరికాదన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని ఆయన డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, యూనియన్ నాయకురాలు మాధవి, సంగీత, సంపూర్ణ, శ్యామల, రాధిక, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి



నవతెలంగాణ జహీరాబాద్

స్వాతంత్ర ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని రసూల్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ జహీర్ రాజా అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక విజ్ఞాన కేంద్రంలో స్వాతంత్ర ఉత్సవాల్లో భాగంగా వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులకు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు, యువత, ప్రజలు పురోగమించి మెరుగైన సమాజ సాధనకు పాటుపడాలన్నారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం, జహీరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన, ఉపన్యాసం వంటి పోటీల వలన విద్యార్థులలో సృజనాత్మకత పెంపొం దుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నం దుకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రాన్ని అభినందించారు. పోటీల్లో గెలిచిన 70మంది విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కాగా ఈ సభలో విద్యార్థులు దేశభక్తి పాటలు, నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సభకు ముందు విద్యార్థులు మహాత్మాగాంధీ, అంబేద్కర్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, ఝాన్సి లక్ష్మీబాయి, లక్ష్మి సెహగల్, మల్లు స్వరాజ్యం వంటి స్వాతంత్ర పోరాట యోధుల వేషధార ణలతో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఇనస్పెక్షన్ బంగ్లా(ఐబీ) నుంచి శ్రామిక్ విజ్ఞాన కేంద్రం, యస్.జి.ఓ కాలని వరకు పెద్ద ఎత్తున నినాదాలతో 250 మందితో ఉత్సాహంగా ప్రదర్శన నిర్వహించారు. సభకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ డా.ఎ.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. బయాలజి టీచర్ రామచందార్, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ రాంచందర్, కార్యదర్శి డా.కె.శివబాబు, ట్రెజరర్ యస్.మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు వలి టీచర్, శ్వేత, వెంకటేశం, అశోక్ సిరిసి, నర్సింలు, శ్రీనివాస్, ఎస్తేర్ రాణి టీచర్, పూలమ్మ, ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రాహుల్ కిరణ్ పరామర్శ

నవతెలంగాణ-రాయికోడ్



మండల పరిధిలోని ఇందుర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కక్కెరవాడ సమ్మయ్య, ఆయన సోదరుడు బీఆర్ఎస్ మాజీ గ్రామాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు కక్కెర వాడ మాణిక్యం ఇద్దరూ వారం రోజుల వ్యవధిలో గుండె పోటుతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సోదరుడు చంటి రాహుల్ కిరణ్ బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించి.. వారి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పిస్తూ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ కిరణ్ మాట్లాడుతూ.. సమ్మయ్య, మాణిక్యం కుటుంబానికి ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందజేసి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మెన్ మల్లికార్జున్ పాటిల్, ఎంపీపీ మమత అశోక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వరాజు పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్, ఆత్మ చైర్మెన్ చేవెళ్ల విట్టల్, వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, వరం ఉపాధ్యక్షుడు తుకారం, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డీడీలు తీసి ఆరునెలలైనా.. గొర్రెలు పంపిణీ చేయరా?



నవతెలంగాణ-జోగిపేట


రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా డీడీలు తీసి ఆరు నెలలు గడుస్తున్నా..నేటికి గొర్రెలు పంపిణీ చేయరా? అని జోగిపేట శ్రీ బీరప్ప స్వామి గొర్రె కాపరుల సంఘం కార్యదర్శి కడాల రాములు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణీని తక్షణమే చేపట్టాలని సంగారెడ్డి జిల్లా వెటర్నరీ జేడీ వసంత కుమారికి సంఘం సభ్యులతో కలిసి ఇటీవలే వినతి పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సంఘంలో రెండో విడతలో మొత్తం 70 మంది సభ్యులకు గాను 40 మందికి మాత్రమే మంజూరి వచ్చిందని.. వారు ఒక్కొక్కరు రూ.43,750 చొప్పున డీడీల రూపంలో చెల్లించారన్నారు. అధికారులు నిర్లక్ష్యంతో మిగిలిన 30 మంది జాబితా రాలేదన్నారు. అధికారులు డాటా ఎంట్రీ సక్రమంగా చేయకపోవడంతోనే వారు నష్టపోవాల్సి వచ్చిందని ఆరోపించారు. గొర్రె కాపరులు అప్పులు తీసుకువచ్చి డబ్బులు కట్టారని.. ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే గొర్రెల యూనిట్లను మంజూరు చేయాలని కోరారు. జోగిపేట పట్ట ణంలోని శ్రీ మల్లికార్జున గొర్రె కాపరుల సంఘం, శివలింగ గొర్రె కాపరుల సంఘాలకు సంబంధించిన రెండో విడత గొర్రెల యూనిట్లు కూడా మంజూరు కాలేదని తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సదాశివుడు, మల్లయ్య, లింగమయ్య, నాగరాజు, మహేష్, మల్లేశం, రాములు, ఎల్లం, బాల్రాజ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలో ఉన్న అన్ని దళిత కుటుంబాలకు దళితబంధును వర్తింపజేయాలని ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు నత్తి దశరథ్ డిమాండ్ చేశారు. బుధవార విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడా రు. నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ.. దళితులకు ఏ మాత్రం పట్టించుకోకపోవడం లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళితులకు అనేక రకాల సంక్షేమ పథకాలు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ చేసిన కృషి.. ఇప్పుడున్న ఎమ్మెల్యే ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కేవలం తమ అనుచరులకు మాత్రమే కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా దళితుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా దళితబంధు పథకాన్ని ప్రతి ఒక్క దళిత కుటుంబానికి వచ్చే విధంగా చూడాలన్నారు. లేనియెడల రాబోయే ఎన్నికల్లో దళితులమంతా ఏకమై తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు



గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రేణుకుమార్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకునేందుకు సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని తీసుకువచ్చారని ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్ సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో గృహలక్ష్మి పథకంపై గ్రామంలోని పూరిగుడిసెలను సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నందిని, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ పట్టణంలోని ఇందిరాగాంధీ అవుట్‌డోర్ స్టేడియం, పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, గుల్షన్ క్లబ్‌లో స్త్రీ, పురుషులకు అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్, చెస్, వాలీబాల్, క్యారమ్స్ క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నాగరాజ్ మాట్లాడుతూ గతంలో కంటే ఈ సారి 62 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ క్రీడా పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు శ్రీనివాసరావు, మాధవరెడ్డి, పీఈటీలు శ్యామయ్య, వినోద్, దాసరి మధు, రాజేందర్, నరేష్, రవి, సత్యనారాయణ, దేవేందర్ రెడ్డి, ప్రదీప్, హరీష్ లు పాల్గొన్నారు.

పంటల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



గ్రామాలలో పండిస్తున్న పంటల వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ సూచించారు. బుధవారం మండలంలోని పాలాట గ్రామంలో వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వరి పంటల సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. అలాగే గ్రామంలో రైతులు వేస్తున్న పంటల వివరాలను తప్పకుండా ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నరేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ యాదగిరి, పాల్గొన్నారు.

సీఎం మెదక్ పర్యటన వాయిదా

నవతెలంగాణ-మెదక్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ ఈ నెల 23కి వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున, వాతావరణ శాఖ జిల్లాలో ఎల్లో అలర్టు జారీ చేసిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెల 19న జరగాల్సిన మెదక్ సమీకృత కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఈ నెల 23కి వాయిదా పడిందన్నట్లు తెలిపారు. యధావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని తెలిపారు.

నిధులు మంజూరు చేసిన ఎంపీకి సన్మానం

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని పెద్ద తాండా చిన్న తాండా జెమ్లు తాండాలకు రోడ్డు నిర్మాణం రూ.3.02 లక్షలు మంజూరు చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని బుధవారం మండల నాయకులు సన్మానించారు. ఎంపీపీ సబిత రవీందర్, జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పెద్ద తాండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, తాండా సర్పంచ్ చత్రియా నాయక్, సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్ లు రామాయపల్లిలోని ఎంపీ గెస్ట్ హౌస్‌లో కలిసి కృతజ్ఞతగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తాండాల ప్రజల తరపున, మండల ప్రజల తరపున ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు మురళియాదవ్

నవతెలంగాణ-చిలిపిచెడ్



మండల పరిధిలోని సోమక్కపేట గ్రామంలో అంతారం రాజు తల్లి మానెమ్మ ఇటీవల చనిపోవడంతో బాధిత కుటుంబాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దశరథ్,మండల ప్రధాన కార్యదర్శి రామగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ నాగేష్, యువ మోర్చా అధ్యక్షులు సత్యం,బూత్ అధ్యక్షుడు అర్జున్, రాందాస్ గూడా భూత్ అధ్యక్షుడు సిద్ధిరాములు, అంతారం కృష్ణ,శివ శంకర్,అశోక్ యాదవ్,రాజు యాదవ్,నర్సింగ్ యాదవ్, అరుణ్,ఆంజనేయులు, యువకులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోండి

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి గ్రామ పంచాయితీ ఈఓ వెంకటేష్‌ను డీసీసీ మెదక్ జిల్లా నాయకుడు ఈరప్ప యాదగిరి యాదవ్ పంచాయితీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి ఈ.ఓ తో పట్టణంలోని సమస్యలపై చర్చించారు. వర్షాకాలం కావడం వలన దోమలు ఎక్కువగా ఉంటాయని, వాటి కారణంగా డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌లు ప్రబలుతాయన్నారు. పట్టణంలోని 14 వార్డులు అన్నిటిలోనూ మురుగు కాలువలు శుభ్రం చేయలేదని, కొన్ని చోట్ల నుంచి చెత్త కూడా తరలించడం లేదని, దోమల బెడద అధికంగా ఉందని, ప్రజలు అవస్థల పాలవుతున్నారని ఫిర్యాదు చేశారు. దోమల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, దోమల మందు పిచకారి చేయాలని డిమాండ్ చేశారు. ఈ.ఓ వెంకటేష్ పట్టణ ప్రజల సమస్యలు తన దృష్టికి తేవాలని వాటిని పరిష్కరిస్తానన్నారు. వెంటనే సిబ్బందిని పురమాయించి సమస్య పరిష్కారం చేస్తానని ఈఓ వెంకటేష్ అన్నారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా నాగభూషణం

నవతెలంగాణ-నర్సాపూర్



ముదిరాజ్ మహాసభ నర్సాపూర్ మండలం అధ్యక్షులుగా కొండి నాగభూషణంను నియమిస్తూ. బుధవారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మన్నేగళ్ళ రామకృష్ణయ్య, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి స్వామీలు, నాగభూషణంకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులుగా ఎన్నికైన నాగభూషణం మాట్లాడుతూ, నర్సాపూర్ మండలంలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.

నూతన ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన అహ్మద్ మోహిఉద్దిన్



నవతెలంగాణ-నార్సింగి : మండల కేంద్రంలోని స్థానిక నార్సింగి పోలీస్ స్టేషన్లో పని చేసిన ఎస్.ఐ నర్సింలును బాన్సువాడ సమీపంలోని బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో నార్సింగి నూతన ఎస్.ఐగా అహ్మద్ మోహిఉద్దిన్ బాధ్యతలు చేపట్టారు. గతంలో అహ్మద్ కామారెడ్డి జిల్లా భిక్నూర్ పోలీస్ స్టేషన్లో సేవలను అందజేశారు. భికనూర్ నుంచి మెదక్ ఎస్పీ కార్యాలయంలో 4 రోజులు విధులు నిర్వహించి ఎన్నికల కమిషనర్, ఎస్పీల ఆదేశాల మేరకు నార్సింగిలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, చట్ట పరమైన సమస్యల పై తన సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం నూతన ఎస్.ఐ అహ్మద్ ను నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్‌లు శాలువాతో సన్మానించారు.

సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-నర్సాపూర్

సర్వ శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు ఉద్యోగుల పనిచేస్తున్న వారిని ప్రభుత్వం. పోలీసుల చేత అరెస్టు చేయించడం పట్ల టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని, టీఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలని, రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో బుధవారం ఎస్పిడి కార్యాలయం హైదరాబాదు నందు జరిగిన నిరసనలో పాల్గొన్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి నిర్బంధించడం సరైన పద్ధతి కాదన్నారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఉద్యోగులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నేడు మెదక్‌లో మెగా జాబ్ మేళా

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం

మెదక్ నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం

హల్చల్ చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఫ్లెక్సీలు

నవతెలంగాణ-మెదక్



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందుకు సంబంధించిన ఎమ్మెల్సీ ప్రచార ఫ్లెక్సీలు నియోజకవర్గంలో హల్చల్ చేస్తున్నాయి. మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్స్, ద్వారకా గార్డెన్స్ లలో ఈనెల 17న గురువారం ఎమ్మెల్సీ 61వ జన్మదినం సందర్భంగా మెగా జాబ్ మేళా, రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. 70 కి పైగా కంపెనీల్లో 4000 ఉద్యోగాలు కల్పించే విధంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువత లింక్ లేదా క్యూఆర్ కోడ్ పై క్లిక్ చేయడం ద్వారా ముందస్తుగా తమ బయోడేటా వివరాలను



పంపే విధంగా ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామానికి చెందిన శేరి సుభాష్ రెడ్డి తెలంగాణ ఉద్యమం నుంచి నమ్మిన సిద్ధాంతాన్ని వదిలిపెట్టకుండా నమ్మకం, నిజాయితీతో తెలంగాణ రాష్ట్ర సమితిలో



పనిచేసి సీఎం కేసీఆర్‌కు విశ్వాస పాత్రుడిగా నిలిచారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సీఎం రాజకీయ కార్యదర్శిగా, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా, ఎమ్మెల్సీ గా శేరి సుభాష్ రెడ్డికి గౌరవ ప్రదమైన పదవులను సీఎం కట్టబెట్టారు. మెదక్ నియోజకవర్గములో వైద్య సహాయం కోసం ఎంతో మందికి ఎల్ఓసిలు అందివ్వడంతో పాటు పలు అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తూ తనకంటూ ప్రత్యేకతను ఏర్పరచుకుంటున్నారు. ప్రజా సేవలో భాగంగా తన 61 పుట్టిన రోజు సందర్భంగా మెదక్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో మెదక్ పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.

విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్

- ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి
- మండల ఇంచార్జ్ కొట్టాల యాదగిరి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బారీ బహిరంగ సభ సందర్భంగా మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మండల ఇంచార్జ్ కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ జిల్లాలోని నూతన కలెక్టరేట్ భవనం, జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. దాంతో మండలాల నుంచి అధిక సంఖ్యలో జనసమీకరణ చేపడుతున్నారు. దాంతో బుదవారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలతో మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు ఎక్కడ కూడా నిర్మించలేదన్నారు. సీఎం కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో కూడా ఇలాంటి ఐఓసి భవనాలు లేవన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను నిర్మించడం జరగుతుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముందుకు వెలుతున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అలాంటి నాయకునికి ప్రతి ఒక్కరు అండగా ఉండి తిరిగి బీఆర్ఎస్‌ పార్టీకి పట్టంకట్టాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ నెల 23న జరిగే ముఖ్యమంత్రి సభకు తూప్రాన్ డివిజన్ నుంచి పదివేల మందిని సమీకరించేందుకు అన్ని ఏర్పాట్లను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, నాయకులు పురం రవిముదిరాజ్, సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి,



రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు పూల అర్జున్, మాదవరెడ్డి, నర్సయ్య, నాయకులు పల్లపు రమేష్‌లతో పాటు మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం సభకు లక్ష్యానికి మించి జనాలను తరలిస్తాం

ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్ పర్సన్‌లు

నవ తెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లాలో ఈనెల 23న జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నుంచి లక్ష్యానికి మించి జనాలను తరలిస్తామని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి లు అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు 24 గంటల కరెంటు రైతు బీమా, రైతు బంధు రైతు రుణమాఫీ, పింఛన్లు వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని వివరిస్తూ వారికి సమాధానం చెప్పాలన్నారు. సీఎం బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గ నుంచి 4 వేల మందిని తరలించడానికి టార్గెట్ ఇవ్వగా టార్గెట్‌కు మించి సుమారు 50 వేల మందిని తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ముఖ్య కార్యకర్తలు వారి వారి గ్రామాల నుంచి ప్రజలను తీసుకొని రావాలని సూచించారు, అనంతరం. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ మెదక్‌లో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మెదక్ నియోజకవర్గం కంటే. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్



రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, పి ఎ సి ఎస్ చైర్మన్ రాజు యాదవ్ ,ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భోగ శేఖర్,, రమణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి,, నాయకులు కే కృపాచారి, కుమ్మరి నాగేష్,, అంజనేయులు గౌడ్ ,హబీబ్ ఖాన్ రమేష్ నాయక్, నవీన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను అడ్డుకుంటాం

- ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదు
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని నడిపిస్తాం
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మెదక్

గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ పది వేల మంది కార్యకర్తలతో సీఎం కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పథకాల పేరిట రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న పథకాలు పూర్తి స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మాత్రమే చెందుతున్నాయని ఆరోపించారు. తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. మెదక్ జిల్లాలో తప్పా మిగతా జిల్లాల్లో ఎప్పుడు నూతన కలెక్టరేట్ కార్యాలయాలను ప్రారంభించారన్నారు. తొమ్మిది సంవత్సరాలు పూర్తి అవుతున్నా అసంపూర్తిగా కలెక్టరేట్, ఎస్పి కార్యాలయాలను ప్రారంభించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2018 ఎన్నికల్లో మెదక్ సభలో జిల్లాను అభివృద్ధి చేసుకునేది చాలా ఉందని ప్రగల్బాలు పలికిన సీఎం కేసీఆర్ ఏం అభివృద్ధి జరిగిందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని పలుశాఖలకు చెందిన జిల్లా కార్యాలయాలను పక్క జిల్లా అయిన సిద్ధిపేటకు తరలించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఏడుపాయల దేవాలయాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రంలో దేవాలయాలు, బడులు అన్ని మారుతాయని, యాదాద్రి నర్సింహ్మస్వామి దేవాలయం మాదిరిగా ఏడుపాయల దుర్గమ్మ దేవస్థానంను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.



మెదక్ ప్రాంతం మీద, మెదక్ జిల్లా వాసుల మీద సీఎం కేసీఆర్‌కు ఎందుకు వివక్ష అని మండిపడ్డారు. పార్టీ అధికారంలోకి రాగానే 2024 లో నిజాంషుగర్స్ చక్కెర కర్మాగారాన్ని తిరిగి నడిపిస్తామని, ఆ చక్కెర కర్మాగారంలో పని చేసిన కార్మికులందరిని తిరిగి విధుల్లోకి తీసుకొని నిజాంషుగర్స్‌ను నడిపించే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి, కౌన్సిలర్ మామిళ్ల ఆజనేయులు, ప్రభాకర్ రెడ్డి, పల్లె రాంచాందర్ గౌడ్, కౌన్సిలర్‌లు లింగం, శేఖర్, ఎస్సి సెల్ రాష్ట్ర నాయకులు శ్యాం సుందర్, గోవింద్ నాయక్, శంకర్, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు,శ్యాం రెడ్డి, రాంరెడ్డి, యాదగిరి, భాను, సతీష్, పద్మ మనోజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైపు అన్ని వర్గాల చూపు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

బీఆర్ఎస్ లోకి చేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మెదక్

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తూ ఉన్నారని మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి చిన్నశంకరంపేట మండల పరిధిలోని టీ మాదాపూర్‌కు చెందిన 300 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. భూములకు సంబంధించిన సమస్యలను పారతోలేందుకు ధరణి కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. అనవసరంగా కొందరు ధరణిపై రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే.. 3గంటల కరెంటు సరఫరా చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు ఆరు గంటల కరెంటు ఇస్తేనే పంటల



సాగు నీటి తడులు అందక రైతులు రోడ్లెక్కిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెట్లోరి రాజు, నాయకులు నారాయణ, అశోక్ సురేష్, దేవయ్య, శంకరయ్య, దశరథం, మాణిక్యం, మహేందర్, ప్రశాంత్, నర్సింలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి 9 వ వార్షికోత్సవం

బాప్టిసం ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి భక్తి మార్గంలో నడవాలని మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు అన్నారు. నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చి 9వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద చింత కుంట గ్రామంలోని లోగోస్ గా స్పెల్ మినిస్ట్రీస్ చర్చి ప్రశాంతమైన వాతావరణంలో ఉందని ఇక్కడికి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో దైవ ప్రార్థన చేయాలన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఈ చర్చిలో పాస్టర్స్ దైవ ప్రార్థన చేయడం చర్చి నిర్వ హకులు హెప్సిబా రేణుకా హనోక్ కృష్ణ దంపతులు ఇటువంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈ చర్చిలో బాప్టిసం ట్యాంకును ప్రారంభించినట్లు వారు తెలిపారు. క్రైస్తవ పర్వదినాల్లో ఈ చర్చిలో పాస్టర్లు ప్రత్యేకంగా దైవ ప్రార్థన చేయడం విశేషమన్నారు. హెప్సిబా రేణుకా హనోక్ కృష్ణ, దైవభక్తితో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు కూడా నిర్వహించడం సంతోష కరమైన విషయమన్నారు. ఈ చర్చి



అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివ కుమార్, ఉప సర్పంచ్ కాడరీ నాగరాజు, మానేయ్య, భిక్షపతి, చర్చి పాస్టర్స్ లాజరస్, డాక్టర్ రాజ్ పాల్,రెవ సువర్ణ రాజ్,ఆనంద్ రాజ్, దేవదాస్, పౌలు, పాల్ చందర్, మైకేల్,గ్రామస్తులు పాల్గొన్నారు..

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

వెలకట్టలేనిది ప్రాణం విలువ

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

ప్రాణం విలువ వెలకట్టలేనిదని, వాహనాలు నడిపే సమయాల్లో ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే ప్రమాదాలను నివారించ వచ్చని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళలో భాగంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 200 మంది యువకులకు డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ వల్ల బహుల ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు,



మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఉమర్, నాయకులు జుబేర్ తదితరులు ఉన్నారు.

సోలార్ విద్యుత్ యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

శ్రీనిధి రీజనల్ మేనేజర్ గంగారాం

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



డ్వాక్రా గ్రూపులకు శ్రీనిధి ద్వారా సబ్సిడీతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలని దీనిని మహిళా గ్రూపులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనిధి రీజినల్ మేనేజర్ గంగారం పేర్కొన్నారు . బుధవారం మనోహరాబాద్ మండల సమైక్య పరిధిలోని లింగారెడ్డిపేట్ గ్రామంలో స్త్రీ నిధి మహిళా బ్యాంకు ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్‌ను శివగోని సబిత పెంటా గౌడ్ యమునా సంఘంలో ఉన్నారు. కాగా గ్రూపు సభ్యురాలైన సబిత త్రీ కిలో వాట్ సోలార్ యూనిట్‌ను తీసుకోవడం జరిగిందన్నారు. సోలార్ యూనిట్ విలువ మొత్తం రూ.1,92,360లు కాగా రూ.57,360లు సబ్సిడీ రావడం జరుగుతుందని తెలిపారు. ఇందులో స్త్రీ నిధి మహిళా బ్యాంకు ద్వారా ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు వస్తాయని సభ్యురాలు వాటాగా రూ.6,500లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతిరోజు 12 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది ఇంట్లో వాడుకోగా మిగిలిన విద్యుత్తు గ్రిడ్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన విద్యుత్‌కు సభ్యురాలకు యూనిట్‌కు రూ. 4 చొప్పున ప్రభుత్వం తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం రాబోయే కాలంలో సమాజం విద్యుత్తు కొరతా లేకుండా ఉండడానికి సబ్సిడీ రూపంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్లను పంపిణీ చేస్తుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్, ఏపీఎం పెంట గౌడ్, సీసీ గ్రామ సంఘం లీడర్లు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న సీఎం కేసీఆర్



నవతెలంగాణ-మద్దూరు

పేద ప్రజలకు సీఎం కేసీఆర్ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన ఆడెపు శ్రీనివాస్‌కు సీఎంఆర్ఎఫ్ నిధి నుంచి రూ.55 వేల చెక్కును అందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ నిరుపేద పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆడెపు శ్రీనివాస్ కు రోడ్డు ప్రమాదానికి గురై వైద్యానికి అయినా ఖర్చు తన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి రూ.55 వేలు మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరుకు సహకరించిన మంత్రి హరీష్ రావు, సీఎం కేసీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సందీప్, రాకేష్, అర్విండ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన డీఈ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాక్‌పూర్ గ్రామంలో మనఊరు మన బడి నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చేర్యాల పి.ఆర్. డీఈ శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మనఊరు మన బడి నిర్మాణ పనులను ఆయన బుధవారం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడిలో జరుగుతున్న పనులను త్వరత గతిన పూర్తి చేయాలని, పనులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి కాంట్రాక్టర్ రాజు తదితరులు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనకై 18న జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

- జేఏసీ కో చైర్మెన్ పూర్మ ఆగం రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

చారిత్రక, రాజకీయంగా అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, డివిజన్ సాధనకై ఈ నెల 18న చేర్యాల గాంధీ సెంటర్ వద్ద జరిగే భారీ ధర్నాను జయప్రదం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి కోరారు. బుధవారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సర్పంచ్ ఆలేటి రజిత-యాదగిరి అధ్యక్షతన జరిగిన జేఏసీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ చారిత్రకంగా, రాజకీయంగా అన్ని అర్హతలు కలిగిన చేర్యాల ప్రాంతాన్ని ముక్కలు చెక్కలుగా విడిదీసి ఈ ప్రాంత ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ డివిజన్ విషయంలో నోరు మెదపకపోవడమేంటని ఆయన ప్రశ్నించారు. తాలూకాగా, నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల ఒక చిన్న మండలంగా కుదించబడి రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోయిందని, గత కొన్ని సంవత్సరాలుగా జేఏసీ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ సర్పంచులతో తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపినపటికీ తీర్మానాలు ఎక్కడ వేశారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కనీసం చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ప్రాంతేతరుడు కాబట్టే చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ అంశంపై వెంటనే మంత్రి హరీష్ రావు, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ అంశం పట్ల నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. అనంతరం వల్లంపట్ల జేఏసీ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్ గుండేగొని మల్లేశం, కో కన్వీనర్ మల్లిగారి రంజిత్, కొండ జగన్ కోశాధికారి వేల్పుల విజయ్, సలహాదారు వేల్పుల యాదగిరి కమిటీ సభ్యులుగా వంగపల్లి యాదగిరి, వేల్పుల ప్రకాష్, గుండెగొని రామచంద్రం, శ్రీను, యాదగిరి, సమెల్, శ్రీదర్ తదితరులు ఎన్నికయ్యారు.

ఇది జైలా? గురుకులమా..?







నవతెలంగాణ-దౌల్తాబాద్:

గురుకుల పాఠశాలను చూస్తుంటే జైలు కంటే అధ్వానంగా కనిపిస్తుందని దుబ్బాక నియోజకవర్గం అధ్యక్షులు జింక సంజీవ్ ఆరోపించారు. మండలంలోని లింగరాజు పల్లి మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల (ఎంజెపి)లో బహుజన సమాజ్ పార్టీ అధ్వర్యంలో ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ విద్యకు పెద్దపీట వేస్తున్నామన్న మాటలు చెప్పడం తప్ప చేసిందేమి ఆయన మండిపడ్డారు. వందలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు తమ తల్లిదండ్రులు గురుకులానికి పంపించిన పాపానికి కనీస వసతులు లేకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు టాయిలెట్స్, మరుగుదొడ్లతో పాటు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ప్రతిరోజు విద్యార్థులు బయటకు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారన్నారు. హాస్టల్ ప్రాంగణం మొత్తం అంతా కూడా పిచ్చి మొక్కలతో నిండి ఉందన్నారు. హాస్టల్లో కనీసం సరిపడా మరుగుదొడ్లు లేవన్నారు. ఉన్న గదులలో లైట్లు లేకపోవడం బాధాకరమన్నారు. డైనింగ్ హాల్ శుభ్రంగా లేకపోవడంతో అంటురోగాలు వచ్చే ప్రమాదం మెండుగా ఉందన్నారు. కొంతమంది విద్యార్థులు కాంపౌండ్ వాల్ దూకి దౌల్తాబాద్ పట్టణానికి వెళ్తున్నారన్నా రు. ఈ విషయాన్ని స్థానికులు అధ్యాపకులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్, ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కోశాధికారి ఎల్ల శంకర్,బి వి ఎఫ్ కన్వీనర్ శ్రీరాముల సుధాకర్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు నల్కా నర్సింహులు, ఉపాధ్యక్షులు ఉడుత స్వామి, రాయపోల్ మండలం అధ్యక్షులు సొక్కం స్వామి , తిరుమలపూర్ గ్రామ అధ్యక్షులు నల్కా నవీన్, సురంపల్లీ గంగాధర ప్రభాకర్, జక్కుల స్వామి పాల్గొన్నారు

దళిత బంధు అందరికీ వర్తింపజేయాలి



నవతెలంగాణ-కొండపాక

దళిత బందు అన్ని కుటుంబాలకు వర్తింపచేయాలని కొండపాక మండలం బందారం గ్రామంలో పలువురు దళితులు ఆందోళనకు దిగారు. బుధవారం గ్రామ పంచాయతీ ముందు వంటా వార్పు చేసి నిరసన తెలిపారు. గ్రామానికి మంజూరైన వాటిని స్థానిక నాయకులు వారి ఇష్టం ఉన్నవారికి ఎంపిక చేశారని మండిపడ్డారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దళిత బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ పక్కన పెట్టి.. రాజ్యాధికారం వైపు పయనిద్దాం

- మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎస్సీ వర్గీకరణ అంశం పక్కన పెట్టి అందరూ కలిసి రాజ్యాధికారం వైపు పయనిద్దామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య కోరారు. హుస్నాబాద్ పట్టణంలో ఎస్ఆర్ఎల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యా రు. హుస్నాబాద్ కట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి, ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడాడుతూ ఇటీవల కాలంలో రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తమ రాజకీయ స్వలాభం కోసం పదేపదే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెర మీదికి తెస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల రాజ్యసభ వేదికగా ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ బీజేపీ కేంద్రమంత్రి నారాయణస్వామి బదులిస్తూ ఎస్సి వర్గీకరణకు ఏడు రాష్ట్రాలు మాత్రమే మద్దతు ఇచ్చాయని 14 రాష్ట్రాలు వ్యతిరేకంగా ఉన్నాయని ఎస్సీ వర్గీకరణ కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ఏ పార్టీ అయినా మద్దతు ఇచ్చిన ఆ పార్టీని వచ్చే ఎన్నికలలో మాలలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంజీరేపు ఎల్లేష్, మాల మహానాడు మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అల్లిబిల్లి నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి రాముల వెంకట్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు ప్రబ్బతి సతీష్, హుస్నాబాద్ డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల బాబురావు, న్యాయవాది రాజమౌళి, కోహెడ మండల అధ్యక్షుడు సుమన్, లక్ష్మీరాజు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో హిందీ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ-కొండపాక

కొండపాక మోడల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం)లో టిజీటీ హిందీ పోస్ట్ కోసం ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనీసా తెలిపారు. గంటల ప్రాతిపదికన బోధించుటకు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 18న 10 గంటలకు సంబంధిత పత్రాలతో నేరుగా హాజరుకావాలని తెలిపారు. ఇది పూర్తిగా తాత్కాలికమే అని పీరియడు ప్రకారం గౌరవ వేతనం ఇవ్వనున్నట్టు తెలిపారు.

అధికార పార్టీ అనుచరులకే దళిత బంధు

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ - సిద్దిపేట



అధికార పార్టీ అనుచరులకే దళితబంధు మైనార్టీ బంధు, ప్రభుత్వ పథకాలు ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆరోపించారు. సిద్దిపేటలో బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు మద్యం టెండర్లపై ఉన్న ఆసక్తి ప్రజా సంక్షేమంపై లేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వారి అనుచరులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు దక్కుతున్నాయని, అర్హులకు దక్కడం లేదని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టుకునేందుకు మూడు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు కొత్త రూల్స్ పెడుతూ మాట మార్చిందన్నారు. వారికి ఎలాంటి షరతులు విధించకుండా మూడు లక్షల రూపాయలు అకౌంట్‌లో జమ చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే న్యాయం చేస్తామని, పథకాలు ప్రతి అర్హునికి అందేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్, యువజన పట్టణ అధ్యక్షుడు ఖయూజుద్దీన్, సిద్దిపేట పట్టణ ప్రధానకార్యదర్శి గ్యాదరీ మధు, అనిల్, సంతోష్ గౌడ్, సిద్ది రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుతో పచ్చని పల్లెల్లో చిచ్చు పెట్టిన కేసీఆర్

- బీఆర్ఎస్ నాయకులకే దళిత బంధు పథకమా?
- ప్రచారానికే పరిమితమైన పథకాలు
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్రం ఏర్పడితే దళితుడే ముఖ్యమంత్రి అని చెప్పి ఆ రోజు దళితులను సీఎం కేసీఆర్ మోసం చేశారని, ప్రస్తుతం దళిత బంధు పేరుతో దళిత ఓట్లకోసం పచ్చని పల్లెల్లో మరోసారి చిచ్చు పెట్టి, దళితులను మోసం చేస్తున్నాడని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. జిల్లాలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని ఇచ్చి దళితులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అని చెప్పి ఇప్పుడు కేవలం గ్రామంలో ఐదు ఆరుగురికి మాత్రమే ఇస్తున్నారని, అది కూడా కేవలం బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. బేషరతుగా గ్రామాలలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ దళిత బంధు కారణంగా గ్రామాలలో దళితుల మధ్య చిచ్చు పెట్టె విధంగా కేసీఆర్ సర్కార్ వ్యవహరించడం సరికాదన్నారు. గతంలో కూడా ప్రతి దళితునికి 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్ దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్, ఉపాధ్యక్షులు సందవేని పర్శరాంలు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరి నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్. ఎస్.యు.ఐ నాయకులు ఉడుత ప్రశాంత్, నాయకులు ప్రశాంత్, ముంద్రాతి రవి కొడిశల బాలు, దొడ్డి నరసింహులు, రవి, మనోజ్, ప్రవీణ్, యాదగిరి, రవి జక్రిపోతుల ఎల్లయ్య, కొడిశెల భాను, బాబు , రాజు, శ్రీకాంత్, కే కిషన్, భూపాల్, చిన్న నవీన్. పాల్గొన్నారు.

గ్రామాల్లో సర్వాయి పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలి

- 18న పాపన్న జయంతిని విజయవంతం చేయాలి
- మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామి గౌడ్

నవతెలంగాణ-కొమురవెల్లి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను గ్రామాలలో ఏర్పాటు చేయాలని గౌడ కులస్తులకు మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు స్వామి గౌడ్ కోరారు. బుధవారం స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఈ నెల 18 న గ్రామ గ్రామాన నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . గ్రామాలలో సర్వాయి పాపన్న విగ్రహాలు లేనిచోట విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని, పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి గౌడ బిడ్డ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యం నర్సింలు, మండలాధ్యక్షులు మెరుగు క్రిష్ణ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తిని నర్సింలు గౌడ్, కోశాధికారి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి ముత్యం విజయ్ కుమార్, సంఘం నాయకులు దొడ్ల భిక్షపతి, పచ్చి మడ్ల కనుకయ్య, గన్నెబొయిన నర్సింలు, పచ్చి మడ్ల బాలనర్సయ్య, ఎల్లయ్య,శ్రీను, బాల్ రాజ్, కనకయ్య ముత్యం పరశు రాములు, శివలింగు రమేష్, దొడ్ల విష్ణు, ముత్యం బాల్ నర్సు, కొయ్యడ సంజీవులు, కొయ్యడ నరేశ్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

రాయపోల్‌ను గజ్వేల్ రెవెన్యూ డివిజనలోనే కొనసాగించాలి

- బీయంపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పి.శంకర్.



నవతెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలాన్ని యధావిధిగా గజ్వేల్ ఆర్డీఓ రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించాలని బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కొత్తగా దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. కానీ రాయపోల్ మండలం గజ్వేల్‌కు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండడమే కాకుండా రాయపోల్ మండల ప్రజలకు అన్ని సౌకర్యాలు కలిగిన పట్టణం గజ్వేల్ ఉందన్నారు. సమీపంలోనే రెవెన్యూ డివిజన్ కార్యాలయం, ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, మెరుగైన రవాణా వ్యవస్థ అన్ని వసతులు గజ్వేల్‌లో ఉండడంతోనే రాయపోల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. కావున రాయపోల్ మండలాన్ని దుబ్బాక డివిజన్‌లో కలిపి ప్రజలను ఇబ్బందుల పాలు చేయొద్దని కోరారు. ప్రజలకు ప్రభుత్వం కార్యాలయాలు అందుబాటులో తెలంగాణ ప్రభుత్వం కొత్త జిల్లాలను, డివిజన్, మండలాలు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. రాయపోల్ మండలాన్ని మొండిగా దుబ్బాకలో కలిపె ప్రభుత్వ కుట్రలను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు నీరుడు స్వామి, మాలమహనాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి, డిబీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, చిప్పల యాదగిరి, సురేష్ పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిరు దొడ్డి



అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు అన్నారు. గొల్ల కురుమలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను అందజేయడం హర్షణీయమన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని కురుమలకు 9 యూనిట్ల గొర్రెలను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. గ్రామంలో 11 మంది లబ్ధిదారులకు రెండో విడతలో గొర్రెల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకోగా 9 మందికి మంజూరు అయ్యాయన్నారు. రూ.1.75 లక్షలతో ఒక్కో కుటుంబానికి 20 గొర్రెలతో పాటు ఒక గొర్రె పొట్టేలు అందించారు. గొల్ల కురుమల ఆర్థిక అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సాయిలు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప బాగులు, డాక్టర్ మౌనిక, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, మార్కెట్ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు లింగం, ఎల్లారెడ్డి, ఉప్పలయ్య పలువురు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- రైతులకు అసలు, మిత్తి రుణమాఫీ చేయాలి
- డాక్టర్ పన్యాల శ్రావణ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో లక్షరూపాయల రుణమాఫీ చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) డాక్టర్ పన్యాల శ్రావణ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. దుబ్బాక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దుబ్బాక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ కార్యకర్తలు గజమాలను వేసి స్వాగతం పలికారు. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మరోసారి మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు రెడీ అవుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని నేటికీ రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టిస్తానని ఎన్నికల్లో చెప్పి నేటికీ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయడంలో జాప్యం చేయడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులకు ఏకకాల రుణమాఫీతో పాటు ఇప్పటి వరకు అయిన వడ్డీని వారీ ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇస్తానన్న రూ. 3016 నిరుద్యోగ భృతిని ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. వారికి ఉద్యోగ కల్పనలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయడం లేదన్నారు. సీఎం కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలుపులో భాగస్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చంద్రీ సంజీవ్ రెడ్డి, దండబోయిన శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నక్క బాల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గున్నాల సాయి కృష్ణ, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు అందే రాజి రెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరి నవీన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బూతు లెవెల్ అధికారులను త్వరగా నియమించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్: దుబ్బాక శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాలలో ఖాళీగా ఉన్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులను త్వరగా నియమించాలని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ తహసీల్దార్‌లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో దుబ్బాక శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసీల్దార్‌లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నందున నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బూతు లెవల్ అధికారులు లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్ల నుంచి బూతు లెవల్ అధికారులుగా నియమించాలన్నారు. అదేవిధంగా త్రాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్ కనెక్షన్, దివ్యాంగ ఓటర్లకు ర్యాంపులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఉండేలా సరి చూసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, నూతన ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం

నవతెలంగాణ-కోహెడ



ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని శనిగరం గ్రామంలో బీహార్ రాష్ట్రం నుంచి బ్రతుకుదెవురువు నిమిత్తం వచ్చిన మహిళ శనిగరం ప్రభుత్వ ఆసుపత్రిలో పాపకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఎంపీపీ హాజరై బీద కుటుంబానికి చెందిన మహిళ వివరాలను తెలుసుకొని తమవంతుగా ఆర్థికసాయం అందించారు. సీఎం కేసీఆర్ పథకాలతో ఆసుపత్రులు మెరుగైన వైద్యం అందిస్తున్నాయని, మండల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిమ్రాతరుణమ్, ఎంపీడీవో మధుసూదన్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

కోనాపూర్‌ను పంచాయతీగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కోనాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు అక్కారం సర్పంచ్ బాలచంద్రం, ఎంపీటీసీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి నివాసంలో వారు మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. అక్కారం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన కోనాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తే ప్రజలకు దూర భారం తక్కుతుందని గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు తెలిపారు. కోనాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు మంత్రి హామీ ఇచ్చారు.

బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామంలో బుధవారం బాలవికాస స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మినరసింహా కంటి ఆసుపత్రి, సీఎస్‌సీ హెల్త్ కేర్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. అలాగే ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు అందజేయడంతో పాటు మెరుగైన వైద్యం కోసం తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, డాక్టర్లు గురుమూర్తి, మధుమిత, ప్రసాద్ క్రిష్ణ, నరేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, బాల వికాస కోఆర్డినేటర్ అన్నామెరి, సుజాత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జిగా పూజల గోపికృష్ణ

నవ తెలంగాణ - సిద్దిపేట



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ గెలుపే దిశగా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలకు యూత్ కాంగ్రెస్ నేతలకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. సిద్దిపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పూజల గోపికృష్ణను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్‌కు, రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర ఇంచార్జిలు సురాభి, కలిద్ హైమాద్, సురేష్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరిస్తూ... బీఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి రావటం ఖాయమన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన లింగంపల్లి బాలవ్వ బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డికి తెలియజేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రెడ్ల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లూరు విజయ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండి వెంకటయ్య, మాజీ సర్పంచ్ బుల్లి రాజ కొమురయ్య, మాజీ సర్పంచ్ గణపురం బాల్ నరసయ్య, డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం సాయిలు, అనంతారం రఘుపతి, బండి రాములు, మేకల పరమేష్, కొంకటి తిరుపతి, గణపురం శేఖర్,కొడముంజ నరేష్, పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మొగుళ్ల శివరాం రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి బుధవారం రూ. 50 వేల విలువ గల కంప్యూటర్‌ను బహుకరించారు. విదేశాలలో స్థిరపడినప్పటికీ సొంత గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న భాస్కర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరెడ్డి అభినందించారు. వివేకానంద ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మంద చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిగమించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎం. పద్మ పాశికంటి వెంకటరమణ,కె. ప్రసాద్, ఎం.ప్రభాకర్, ఎస్.నర్సింగరావు, బి. సంతోష్ కుమార్, ఎల్. మల్లయ్య పాల్గొన్నారు.

నడుస్తూ చెత్త ఏరేద్దాం



నవ తెలంగాణ - సిద్దిపేట: మంత్రి హరీశ్‌రావు ఆలోచన నుంచి పుట్టిన వార్డులలో నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమం చాలా మంచిదని, దీంతో ప్రజల్లో చైతన్యం రావడానికి అవకాశం ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. బుధవారం పట్టణంలోని 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌తో కలిసి ఆమె వార్డులలో తిరుగుతూ చెత్త ఎరివేశారు. మంత్రి హరీష్ రావు నివాసం, మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ నివాసాలు కలిగిన 23వ వార్డులో కలియ తిరుగుతూ రోడ్డు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతంలో చెత్తను ఏరివేస్తూ, వార్డులో ఇంటింటికి తిరిగి వార్డు ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు చెత్తను అందజేసే విధానాన్ని వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు బ్రహ్మం, కలకుంట మల్లికార్జున్, సద్ది నాగరాజు రెడ్డి, వంగ తిరుమల్ రెడ్డి, ఊదర మణిదీప్ రెడ్డి, శ్రీనివాస్, సాయన్న గారి సుందర్, విఠోబా, బింగి రాజేష్, కో ఆప్షన్ మేర సత్తయ్య, వార్డు ప్రెసిడెంట్ యాదగిరి, పబ్బోజు దయాకర్ చారి, అద్దెల్లి కృష్ణ, వడ్డేపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం





తపస్ రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట ఇంచార్జ్ శ్రీనాకర్‌రెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట

పోరాటాల ద్వారా విద్యారంగ సమస్యలు పరిష్కారమవుతాయని తపస్ రాష్ట్ర కార్యదర్శి, సిద్దిపేట ఇంచార్జ్ శ్రీనాకర్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు 19న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శిశు మందిర్‌లో ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కూల్ నుంచి సచివాలయం వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాలలో పోరాటం చేపట్టిందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 317 బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు. జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండవ వేతన సవరణ సంఘాన్ని వెంటనే వేసి మధ్యంతర భృతి ప్రకటించాల్సిన అవసరం ఉందని అన్నారు. పదోన్నతులు, బదిలీలు నిర్వహించకపో వడం మూలంగా విద్యా వ్యవస్థ లో నాణ్యత లోపించిందని, విద్యా ప్రమాణాలు పెంపొందిం చడానికి వెంటనే ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్, నాయకులు బీరకాయ తిరుపతి, జనార్ధన్, నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి, శివ కుమార్, సురేందర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

నవతెలంగాణ కొండపాక

ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సేవా కన్వీనర్ క్యాతం మహేందర్ రెడ్డి అన్నారు. తపస్ చేస్తున్న దశల వారి ఉద్యమంలో భాగంగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నా కు సంబంధించిన పోస్టర్ ను బుధవారం కుకునూరు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని ఎత్తివేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయుటకు గడువు లోపల రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. విద్యారంగం సుదీర్ఘకాలంగా అనేకసమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వం చోద్యం చూస్తున్నదన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేకపోతే విద్యారంగం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డిఏలతో పాటు పెండింగ్ బిల్లును వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ,ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యాభిమానులు మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తపస్ నాయకులు చంద్రోజు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవీ రవీందర్‌కు గజమాలతో ఘనంగా సన్మానం







నవ తెలంగాణ- గజ్వేల్

నిరంతరం పేదలే శ్వాసగా జీవిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక మండల పరిషత్ ఉపాధ్యక్షులు దేవీ రవీందర్ జన్మదిన వేడుకలు బుధవారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజ్ఞాపూర్ నుండి దాదాపు మూడు కిలోమీటర్ల పొడుగున ఘన స్వాగతం పలికారు. గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్, మర్కుకు ములుగు పార్టీ అధ్యక్షులు బెండ మధు, కరుణాకర్ రెడ్డి తదితరులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. దేవి రవీంద్ర అభిమానులు దుబ్బాక యాదగిరి, చిప్పల చిన్న యాదగిరి, ఉమర్, శివకుమార్, హైమద్, రమేష్, తదితరులు దేవీ రవీందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దళిత బహుజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు దేవి రవీందర్ జిల్లాలో ప్రముఖ నేతగా ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. సీఎం క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేశారు. దళిత సంఘాల నేతలు రవీందర్‌కు శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. డిబిఎఫ్ నేత పి.శంకర్, వివిధ సంఘాల నేతలు దాసరి ఎగొండ స్వామి, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి, నీరుడు స్వామి, బండారు దేవేందర్, బ్యాగరి వేణు, బైరం శివ కుమార్ పాల్గొన్నారు

వరిలో సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలి

మండల వ్యవసాయాదికారి డా.నాగేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



వరి నాట్లు వేయడానికి 15 రోజుల ముందే పొలాన్ని దమ్ము చేయడం ప్రారంభించి లేత ఆకుపచ్చ నారు నాటుకుంటే మంచిదని, భూసారం ఎక్కువ ఉన్న పొలాల్లో తక్కువ కుదుళ్ళ, భూసారం తక్కున ఉన్న పొలాల్లో ఎక్కువ కుదుళ్లు ఉండేటట్లు నాటాలాని మర్కుక్ మండల వ్యవసాయాధికారి డా.టి. నాగేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రైతులు సాగు చేసిన పలు వరి పంట పొలాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదురు నారు నాటేటప్పుడు నత్రజని ఎరువును సిఫార్సు కంటే 25 శాతం పెంచి మూడు దఫాలుగా కాక రెండు దఫాలుగా అంటే 70 శాతం దమ్ములో మిగతా 30 శాతం అంకురం దశలో వాడాలన్నారు. భూసారాన్ని బట్టి రసాయన ఎరువుల మోతాదు నిర్ణయించి నత్రజని, భాస్వరం, పొటాష్, జింకునిచ్చే ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలన్నారు. నత్రజనిని కాంప్లెక్స్ ఎరువుల రూపంలో గానీ, యూరియా రూపంలో గానీ వాడవచ్చని, నత్రజనిని మూడు భాగాలుగా చేసి నాటుకు ముందు దమ్ములోను,దుబ్బు చేసే దశలోను, అంకురం దశలోను, బురద - పదునులో మాత్రమే సమానంగా వెజల్లి 36-48 గంటల తరువాత మాత్రమే పల్చగా నీరు పెట్టాలన్నారు.మొత్తం భాస్వరపు ఎరువును దమ్ములోనే వేయాలని, పొటాష్ ఎరువులను రేగడి నేలల్లో ఆఖరి దమ్ములో పూర్తిగా ఒకేసారి చేయాలన్నారు. తేలికపాటి భూముల్లో ఆఖరి దమ్ములో సగం, అంకురం ఏర్పడే దశలో మిగతా సగం వేయాలి. కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా దుబ్బు చేసే సమయంలో గానీ, అంకురం ఏర్పడే దశలో గానీ వేయరాదని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజనీకాంత్, రైతులు, తదితరులున్నారు.